వరంగల్ వాయిస్

Evening Daily

సంపుటి : 04 | సంచిక : 133
పేజీలు : 08 | వెల: రూ.5/-

శనివారం
ఫిబ్రవరి 15, 2025

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net


## ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి



- హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
- సంగెంలో కుడా చైర్మన్ ఇనగాల

8లో..

# చిల్..బ్రో



- ముదురుతున్న ఎండలు
- ఊపందుకుంటున్న బీర్ల అమ్మకాలు
- 13 సంస్థల్లో తయారీ
- రోజుకు సగటున 2 లక్షల కాటన్ల బీర్ల ఉత్పత్తి
- మూడు షిఫ్టుల్లో పనులు
- ధరల పెంపుతో ఏడాదికి రూ.2వేల కోట్ల అదనపు ఆదాయం

రాష్ట్రంలో రోజురోజుకూ ఎండలు ముదురుతున్నాయి. సాధారణంకంటే రెండు నుంచి మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతున్నాయి. దీనికితోడు పెళ్లిళ్లు, శుభకార్యాల సీజన్ కావడంతో బీర్ల అమ్మకాలు ఊపందుకున్నాయి. ఈ మేరకు డిమాండ్ కు తగినట్లుగా బీర్ల కంపెనీలు ఉత్పత్తిని పెంచేశాయి. రాష్ట్రంలో మొత్తం 13 సంస్థలు బీర్లను తయారు చేస్తుండగా.. నాలుగు కంపెనీల్లో మూడు షిఫ్టుల్లోనూ తయారీని వేగవంతం చేశారు. సాధారణ రోజుల్లో అయితే రెండు షిఫ్టులకు మాత్రమే ప్రభుత్వం అనుమతిస్తుంది. ఒక్కో కంపెనీ రోజుకు 2 లక్షల బీర్లను తయారు చేసి డిపోలకు సరఫరా చేసేలా ప్రణాళికలు వేసుకున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కువ శాతం బీర్లు తయారు చేసే కంపెనీ యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ తోపాటు మొత్తం 13 కంపెనీలు రోజుకు సగటున 1.5 లక్షల నుంచి 2 లక్షల కాటన్ల బీర్లను డిపోలకు సప్లయ్ చేసే విధంగా ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ నుంచి అనుమతులు కూడా తీసుకున్నారు. దానికి సంబంధిత రుసుములు కూడా చెల్లించారు. మరోవైపు ఇటీవల బీర్ల ధరలను 15 నుంచి 20శాతానికి పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పెరిగిన మద్యం ధరలు ఈ నెల 11 నుంచే అమలులోకి వచ్చాయి. ధరల పెంపుతో ఏడాదికి రూ.2వేల కోట్ల ఆదాయం వస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. అదే విధంగా స్టాక్ లేదు అనకుండా విక్రయాలు చేయడంద్వారా కూడా మరికొంత ఆదాయం సమకూర్చుకోనుంది. దీంతో ప్రజలు చిల్ అవుతుంటే ప్రభుత్వం మాత్రం ఆదాయం ఫుల్ వచ్చేలా ప్లాన్ చేస్తోంది.

- వరంగల్ వాయిస్ ప్రతినిధి






## కదిలిన యంత్రాంగం

### 'అకేరులో ఆగని దందా' కథనంపై స్పందన

పరివాహక ప్రాంతాల్లో పోలీస్, రెవెన్యూ అధికారుల తనిఖీలు

మండలంలోని ఆకెరు వాగులో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్లు వరంగల్ వాయిస్ దినపత్రికలో ప్రచురితమైన కథనం నేపథ్యంలో శనివారం పర్వతగిరి మండలంలోని పోలీస్, రెవెన్యూ శాఖలు స్పందించారు. ఆకేరు పరివాహక ప్రాంతాల్లోని ఇసుక డంప్ లపై ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పర్వతగిరి ఎస్ఐ ప్రవీణ్ మాట్లాడుతూ ఆకేరు వాగుతోపాటు పరివాహక ప్రాంతాల్లోని పట్టా భూములనుంచి అక్రమంగా ఇసుక తరలిస్తే వాహనాలను సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తనిఖీలో ప్రొబేషనరి ఎస్సై కళ్యాణ్, మండలం రెవెన్యూ అధికారి భారతి పాల్గొన్నారు. – వరంగల్ వాయిస్, పర్వతగిరి



8లో..

## ఘనంగా ఫుడ్ కార్నివాల్..

## విద్యార్థులతో కలెక్టర్ చిట్ చాట్

- దేశాయిపేట ప్రభుత్వ పాఠశాలలో పాల్గొన్న డాక్టర్ సత్య శారద
- జిల్లా వ్యాప్తంగా 125 పాఠశాలల్లో సమావేశాలు



2లో..

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

శనివారం, ఫిబ్రవరి 15, 2025

# విద్యార్థులతో కలెక్టర్ చిట్ చాట్

- దేశాయిపేట ప్రభుత్వ పాఠశాలలో పాల్గొన్న సత్య శారద
- జిల్లా వ్యాప్తంగా 125 పాఠశాలల్లో సమావేశాలు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు దిక్సూచిగా నిలుస్తాయని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అభిప్రాయపడ్డారు. శనివారం వరంగల్ జిల్లా పరిధిలోని దేశాయిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో నిర్వహించిన పేరెంట్స్ సమావేశంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై చిట్ చాట్ నిర్వహించారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 125 పాఠశాలల్లో శనివారం విద్యార్థి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించామన్నారు. ఈ సమావేశాలు పాఠశాల పటిష్టతకు, విద్యార్థి వికాసానికి, సమస్యల పరిష్కారానికి దిక్సూచిగా నిలుస్థాయన్నారు. ఇలాంటి సమావేశాలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య ఆత్మీయ వారధిని నిలుపుతాయన్నారు. దీంతో పిల్లల చదువు, ప్రవర్తన, క్రమశిక్షణ తల్లిదండ్రులు తెలుసుకునేందుకు వీలు పడుతుందన్నారు. పిల్లల విద్యా విధాన తీరుపై వారంలో ఒకసారి అయినా సమీక్షించాలని, సంబంధిత అంశాలపై ఆయా సబ్జెక్టులు బోధించే టీచర్లతో చర్చించాలని కలెక్టర్ సూచించారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థులు రానున్న పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణను అవలంబిస్తే విద్య తానంతట అదే వస్తుందన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయుల బోధన ఎంత అవసరమో తల్లిదండ్రుల పర్యవేక్షణ కూడా అంతే అవసరమన్నారు. చదువుతో పాటు వారి నైపుణ్యాలను వెలికి తీసే కార్యక్రమాలను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.



### ఈవీఎం గోదాముల పరిశీలన..

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల నిర్వహించే సాధారణ తనిఖీల్లో భాగంగా శనివారం ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి, ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణపై ఆరా తీశారు. ఈ తనిఖీలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, తహసీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# మిగులు రాష్ట్రాన్ని.. అప్పులకుప్పగా మార్చారు

- రహదారుల అభివృద్ధికి కేంద్రం వేల కోట్లు
- విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**వరంగల్ వాయిస్, నల్లగొండ :** తెలంగాణ ఏర్పడకముందు మిగులు బడ్జెట్‌గా ఉన్న రాష్ట్రం ఆ తరువాత అప్పులకుప్పగా మార్చారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. తెలంగాణకు కేంద్రం నిధులు కేటాయించడం లేదన్నది పూర్తిగా అవాస్తవమన్నారు. ఇచ్చిన నిధులపై బహిరంగ చర్చకు సిద్ధమా అని రేవంత్ ప్రభుత్వానికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణలో జాతీయ రహదారుల కోసంలక్షా 20వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని గుర్తు చేశారు. రూ. 80వేల కోట్ల పనులు నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. కేంద్రం నుంచి రీజనల్ రింగ్ రోడ్, మెగా టెక్స్ టైల్ పార్క్, రైల్వే కోచ్ తెచ్చామని ఉద్ఘాటించారు. శనివారం నల్గొండలో కిషన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులి సరోత్తమ్ రెడ్డిని గెలిపించాలని కోరారు. మూడు ఎన్నికల్లోనూ పోటీ చేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే అని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల అకాంక్షల కోసం బీజేపీ పనిచేస్తుందన్నారు. రూ.7వేల కోట్లతో రామగుండంలో యూరియా ఉత్పత్తి చేసే పరిశ్రమ ఏర్పాటుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భూమి పూజ చేశారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. ఎరువులకు సబ్సిడీ ఇస్తూ రైతులను బీజేపీ ఆదుకుంటుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు కేంద్రం ఏం ఇచ్చిందని అడగడం ఫ్యాషన్‌గా మారిందని విమర్శించారు. 2014 మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణను పూర్తిగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే దివాలా తీయించాయని ఆరోపించారు. 11 ఏళ్లలో రూ.10 లక్షల కోట్లు అప్పులు చేశాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేస్తున్నారని మండిపడ్డారు. అద్భుతమైన తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని కిషన్‌రెడ్డి విమర్శించారు.

# జయలలిత ఆస్తులు రూ.4వేల కోట్ల పైనే

### కళ్లుచెదిరే ఆభరణాలు, చెప్పులు, చీరలు

**వరంగల్ వాయిస్, బెంగళూరు :** దివంగత తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత ఆస్తులు చూస్తే కళ్లు చెదిరి పోవాల్సిందే. బంగారం, వజ్ర వైఢూర్యాలు మొదలు కాళ్లకు వేసుకునే చెప్పుల వరకు అన్నీ ప్రత్యేకమే. ఆ ఆస్తులను జప్తు చేసుకున్న సమయంలో వాటి విలువను రూ.913.14 కోట్లుగా అధికారులు మదింపు వేయగా.. అది నేడు కనీసం రూ.4 వేల కోట్లుగా ఉండొచ్చని అనధికారికంగా తెలుస్తోంది. అయితే ఇంతకుమించి ఉంటుందని అంటున్నారు. ఇక పోయెస్ గార్డెన్ గురించి వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుకు సంబంధించి తమిళనాడు దివంగత సీఎం జయలలితకు చెందిన ఆస్తులు, పత్రాలను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి బెంగళూరులోని కోర్టు అధికారులు అప్పగించారు. బెంగళూరు పరప్పన అగ్రహార కారాగారంలో ఇప్పటి వరకు జయలలిత ఆస్తులు, పత్రాలను భద్రపరిచారు. 10 వేల చీరలు, 750 జతల పాదరక్షలు, 27 కిలోల బంగారం, వజ్రాభరణాలు, రత్నాలు, 601 కిలోల వెండి వస్తువులు, 1,672 ఎకరాల వ్యవసాయ భూముల పత్రాలు, నివాసాలకు సంబంధించిన దస్తావేజులు, 8,376 పుస్తకాలు తదితరాలను తీసుకు వెళ్లేందుకు భారీ భద్రతతో అధికారులు ఆరు ట్రంకు పెట్టెలు తీసుకువచ్చారు. న్యాయమూర్తి హెచ్ఎన్ మోహన్ సమక్షంలో వాటిని అధికారులకు అప్పగించారు. జయలలిత అక్రమార్జనకు సంబంధించిన కేసు 2004లో తమిళనాడు నుంచి కర్ణాటకకు బదిలీ అయినప్పుడు అక్కడ జప్తు చేసిన ఆస్తులు, పత్రాలను ఇక్కడికి తీసుకువచ్చి భద్రపరిచారు. మరోవైపు తాము జయలలితకు వారసులమని, ఆ ఆస్తులను తమకే అప్పగించాలని జె.దీపక్, జె.దీప అనే వ్యక్తులు వేసుకున్న అర్జీని కర్ణాటక హైకోర్టు ఇదివరకే కొట్టివేసింది. దాన్ని సవాల్ చేస్తూ వారు సర్వోన్నత న్యాయస్థానంలో వేసిన పిటిషన్‌నూ అక్కడి ధర్మాసనం తోసిపుచ్చింది.

# ఎన్ఐటీలో క్యూరా-2025

- ఘనంగా 14వ నేషనల్ లెవల్ మేనేజ్‌మెంట్ ఫెస్టివల్
- పాల్గొన్న 120 మంది బిజినెస్ స్కూల్ విద్యార్థులు



**వరంగల్ వాయిస్, నిట్ క్యాంపస్ :** నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటి) వరంగల్‌లోని మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో 14వ జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ ఫెస్టివల్ 'క్యూరా–2025'శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. రామన్ హాల్‌లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ వేడుకలకు టీజీఎన్పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ రెడ్డి కర్నాటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే ప్రొఫెసర్ డీన్ (ఫ్యాకల్టీ వెల్ఫేర్) ,డైరెక్టర్ ఇంచార్జి ఎ.వేణు వినోద్, మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగాధిపతి ప్రొఫెసర్ జి.సునీత, ఫ్యాకల్టీ అడ్వైజర్ ప్రొఫెసర్ మొహమ్మద్ షఫీ క్యూరా అతిథులుగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం క్యూరా స్టూడెంట్ కో–ఆర్డినేటర్ , శ్రీ శర్జిల్ మాట్లాడుతూ రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ వేడుకల్లో ఏడు పోటీ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. దేశవ్యాప్తంగా 120 మంది బిజినెస్ స్కూల్ విద్యార్థులు ఇందులో పాల్గొంటున్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ మొహమ్మద్ షఫీ మాట్లాడుతూ గత 13 ఏళ్లుగా క్యూరా విద్యార్థులకు పరస్పర అభిప్రాయాలను పంచుకునే వేదికగా నిలుస్తోందని తెలిపారు. ప్రొఫెసర్ జి.సునీత మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగ పరిచయం ఇస్తూ, విద్యా రంగంలో ఉన్నత ప్రమాణాలతో పాటు పారిశ్రామిక అవసరాలను తీర్చే విధంగా విభాగం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రొఫెసర్ ఎ.వేణు వినోద్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర వికాసానికి మేనేజ్‌మెంట్ ఫెస్టివల్స్ ఎంతగానో దోహదపడతాయన్నారు. ముఖ్య అతిథి వరుణ్ రెడ్డి కర్నాటి మాట్లాడుతూ తాజా సమస్యలను పరిష్కరించగల సామర్థ్యం మేనేజ్‌మెంట్ విద్యార్థులకు అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఉద్యోగుల మనోభావాలను అర్థం చేసుకుని, వారితో కలిసి పనిచేసేలా ఒక నాయకుడు ఉండాలన్నారు. టీజీఎన్పీడీసీఎల్ లో తీసుకుంటున్న ముందడుగులను ఉదాహరణగా ప్రస్తావిస్తూ, ఉద్యోగి కేంద్రిత నాయకత్వం ద్వారా సంస్థను విజయవంతంగా నడిపించవచ్చని వివరించారు. ప్రపంచం మొత్తం భారతదేశాన్ని వ్యాపార కేంద్రంగా చూస్తోందని, సంస్థలు పోటీని ఎదుర్కోవాలంటే ఆవిష్కరణలు, కొత్త ఆలోచనలు, అప్డేట్ అవ్వడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రారంభ కార్యక్రమం అనంతరం విభిన్న పోటీలు ప్రారంభమయ్యాయి. వీటిలో మార్కెటింగ్, ఫైనాన్స్, స్ట్రాటెజీ, బిజినెస్ క్విజ్, ప్రెజెంటేషన్, కేస్ స్టడీ తదితర విభాగాలు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో పలుచోట్ల నుంచి వచ్చిన బిజినెస్ స్కూల్ విద్యార్థులు తమ నైపుణ్యాలను పరీక్షించుకుంటున్నారు.



# ముగిసిన జాతర

**అమ్మవారిపేటలో మొక్కులు చెల్లించుకున్న కమిటీ**

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** దామెర గుట్టల్లోని అమ్మవారిపేటలో కొలువై ఉన్న సమ్మక్క, సారలమ్మల మినీ జాతర అంగరంగ వైభవంగా సాగింది. నాలుగు రోజుల పాటు నిర్వహించిన జాతర శనివారంతో ముగిసింది. నగరంలోని చుట్టు పక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. కోళ్లు, యాటలను అమ్మ వారికి బలిచ్చారు. సమ్మక్క, సారలమ్మల ప్రధాన పూజారులు పెద్దబడ్డి బౌరిశెట్టి శ్యాంసుందర్, చిన్నబడ్డి నామని శివమూర్తి, పూజారులు జంపయ్య, రాములు, సంజీవ, సరోజన, ఉమ తదితరులు పాల్గొని మినీ జాతరను విజయవంతం చేశారు. జాతర చైర్మన్ కొడూరి భిక్షపతి, ఆర్గనైజర్ దాసి రాందేవ్, కోశాధికారి బైరి నాగరాజు, సహ కోశాధికారి బైరి హరినాథ్, ప్రచారకర్తలు బాయికాడి కుమారస్వామి, ఆవునూరి రాంమూర్తి తదితరులు పాల్గొని భక్తులకు ఇబ్బందులు కలుగకుండా పర్యవేక్షించారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
శనివారం, ఫిబ్రవరి 15, 2025

# మోడీ పాలనలో విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తి నిర్వీర్యం

- యూజీసీ నూతన ముసాయిదాతో నష్టం
- పీడీఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటీ పృథ్వీ
- యూజీసీ నూతన ముసాయిదా పత్రాల దహనం




**వరంగల్ వాయిస్, కేయూ :** దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన యూజీసీ నూతన ముసాయిదా-2025 దేశ సమైక్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధమని, ఇది భారత రాజ్యాంగం వివిధ రాష్ట్రాలకు కల్పించిన హక్కులను కాలరాయటమేనని పీడీఎస్ యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటీ పృథ్వీ అన్నారు. శనివారం కాకతీయ విశ్వవిద్యాలయం మొదటి గేటు ముందు పీడీఎస్ యూ ఆధ్వర్యంలో ఇటీవల యూజీసీ తీసుకువచ్చిన నూతన ముసాయిదా-2025 పత్రాలు దహనం చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా కాంపాటి పృథ్వీ మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం విశ్వవిద్యాలయాల మనుగడను నిర్వీర్యం చేసి, వాటి స్వయం ప్రతిపత్తిని ప్రశ్నార్ధకంగా మార్చే కుట్రపూరిత విధానాలు అనుసరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోని వివిధ రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న విశ్వవిద్యాలయాల్లో నాణ్యత ప్రమాణాలకు, పరిశోధనల అభివృద్ధికి సరిపడా నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నరన్నారు. వివిధ రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాల్లో వైస్ ఛాన్సలర్ల నియామకాల్లో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు ఉండే కనీస హక్కులను హరిస్తూ, గవర్నర్ లకు, విద్యారంగం పట్ల ఏ మాత్రం అనుభవం లేని వివిధ రంగాల్లోని బడా కార్పొరేట్ వ్యాపారవేత్తలను నియమించుకునే వెసులుబాటును యూజీసీ నూతన ముసాయిదాలో పొందుపరిచారని తీవ్రంగా ఆక్షేపించారు. మోడీ ప్రభుత్వం దేశంలోని విద్య రంగాన్ని పూర్తిగా కాషాయీకరించి, ఆదాని, అంబానీ లాంటి బడా కార్పొరేట్ వ్యక్తులకు అప్పజెప్పి, విద్యను దళిత, గిరిజన, అణగారిన పేద వర్గాలకు అందకుండా పూర్తిగా వ్యాపారమయం చేసేందుకే ఇలాంటి సంస్కరణలకు ఒడిగడుతున్నదని దుయ్యబట్టారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను శాశ్వత ప్రతిపాదికన భర్తీ చేయాలని, యూజీసీ నూతన ముసాయిదాను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, రాష్ట్ర నాయకులు కావ్య, పి.అనూష, కేయూ కన్వీనర్ బాలు, నాయకులు గణేష్, వంశీ, వినయ్, యాదగిరి, హరికృష్ణ, సాయి, శ్రీజ, సాధన, రాజశేఖర్, పృథ్వీరాజ్, చారి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రబెల్లి వాఖ్యలను ఖండిస్తున్నాం

### టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్యయుతంగా పూర్తి మెజారిటీ ఎమ్మెల్యేలతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కోల్పోతుందని దయాకర్ రావు మాట్లాడడం ఆయన అధికార దాహానికి నిదర్శన్నారు. ఆదరించి అందలం ఎక్కించిన తల్లి లాంటి టీడీపీని మోసం చేసి తమ కులబంధువులైన ఆనాటి టీఆర్ఎస్ పార్టీ ఎల్పీలో టీడీపీ ఎమ్మెల్యేలను విలీనం చేసింది వాస్తవం కాదా ? అన్నారు. మోసం, కుట్రలు, ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురి చేయడంలో దయాకర్ రావు దిట్ట కాబట్టి ఆయన కదలికలపై మాకు అనుమానం ఉందన్నారు. ఈ విషయంలో సమగ్ర విచారణ జరపాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర డీజీపీని కలిసి రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ ఎమ్మెల్యేల జోలికి వస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదనిహెచ్చరించారు. తెలుగుదేశం పార్టీలో అన్ని పదవులు అనుభవించి డబ్బులు పదవులకు కక్కుర్తి పడి తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి మోసం చేసిన దయాకర్ రావుది నేర చరిత్ర అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై మాట్లాడే నైతిక హక్కు లేదని తెలియజేస్తున్నామని, తెలంగాణ రాజకీయాల్లో నమ్మకద్రోహానికి ఎర్రబెల్లి దయాకర్ రావు వారసుడని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ తెలిపారు.

## ఓఎస్డీ పోస్ట్ నుంచి మల్లారెడ్డిని తొలగించాలి




**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ యూనివర్సిటీలోని ఓఎస్డీ పోస్ట్ నుంచి మల్లారెడ్డిని తొలగించాలని శనివారం కేయూ లైబ్రరీ వద్ద ప్లకార్డ్స్ ప్రదర్శించి విద్యార్థి సంఘ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా కాకతీయ యూనివర్సిటీలోని ఓఎస్డీ పోస్ట్ నుంచి మాజీ రిజిస్ట్రార్ మల్లారెడ్డిని తొలగించాలని అనేక రకాలుగా ఉద్యమాలు చేస్తున్న ఇప్పటివరకు కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రతాపరెడ్డి స్పందించకపోవడం సిగ్గుచేటుగా భావిస్తూ ఉన్నామన్నారు. అదేవిధంగా గత సంవత్సరంలో రిజిస్ట్రార్ గా పనిచేసిన మల్లారెడ్డి భూ కబ్జాల పేరిట విద్యార్థుల మీద అధిక ఫీజులు వసూలు చేసిన చరిత్ర ఘనత మల్లారెడ్డికి దక్కుతుందని విద్యార్థి సంఘ నాయకులు తెలియజేశారు. కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఓఎస్డీ పోస్ట్ మీద స్పందించి తక్షణమే మాజీ రిజిస్ట్రార్ మల్లారెడ్డిని తొలగిస్తున్నామని ఉత్తర్వులు జారీ చేసే అంతవరకు మా ఉద్యమం ఇలానే కొనసాగుతుందన్నారు. రాబోయే రోజుల్లో కనీవిని ఎరగని రీతిలో ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతి రావు పూలె, గిరిజన సంక్షేమ హాస్టల్ ను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ శనివారం మధ్యాహ్నం భోజన సమయంలో సందర్శించి పరిశీలించారు. ముందుగా మహాత్మ జ్యోతి రావు పూలె హాస్టల్ లోని డైనింగ్ హాల్ ను వంట గదిని తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే ఆహారాన్ని అడిగి తెలుసుకున్నారు. అక్కడే వున్న 10వ తరగతి విద్యార్థి శశి మానేంద్రను సాయంత్రం అందించే స్నాక్స్ ఆహారం, చదువు గూర్చి అడిగారు. అనంతరం గిరిజన సంక్షేమ హాస్టల్ బాయ్స్ ను సందర్శించారు. డైనింగ్ హాల్ ను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్నమెనూ తెలుసుకున్నారు. టాయిలెట్లు, చేతులు కడిగే పంపు వద్ద ఉన్న అపరిశుభ్రమైన వాతావరణం వెంటనే తొలగించాలాన్నారు. పదవ తరగతి విద్యార్థులు,ప్రభాస్ పవన్ కళ్యాణ్, చరణ్ సాయిలతో మాట్లాడుతూ హాస్టల్ లో కల్పిస్తున్న సదుపాయాలపై, వారికి అందుతున్న ఆహారం,విద్య పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాలలోని పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండే విధంగా సానిటేషన్ నిర్వహించాలని సూచించారు. షెడ్యూలు ప్రకారం విద్యార్థిని, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టు వారిగా ఉత్తమ ఫలితాలు సాధించుటకు సిబ్బంది కృషి చేయాలన్నారు. వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట సంబంధిత వసతి గృహాల ప్రిన్సిపల్, హాస్టల్ వెల్ఫేర్ అధికారి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## మరణించిన పోలీస్ కుటుంబానికి చెక్కు అందజేత



**వరంగల్ వాయిస్, క్రైం :** ఆకస్మికంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి పోలీస్ భద్రత నుంచి మంజూరైన చెక్కును వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం అందజేశారు. వివరాల్లోకి వెళితే నర్సంపేట పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న జనార్ధన్ గత సంవత్సరం సెప్టెంబర్ 7న అనారోగ్యంతో మరణించాడు. దీంతో తెలంగాణ పోలీస్ భద్రత పథకం ద్వారా మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి మంజూరు చేసిన రూ.7లక్షల 89 వేల చెక్కులను పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా మరణించిన కానిస్టేబుల్ సతీమణి లీలకు అందజేశారు. ఈ సందర్భంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబ స్థితిగతులపై ఆరా తీయడంతో పాటు, శాఖాపరంగా రావల్సిన బెనిఫిట్లను అందజేసేందుకు తక్షణ చర్యలు గైకొనాల్సిందిగా పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో అదనపు డీసీపీ రవి, పరిపాలన విభాగం ఏవో రామకృష్ణ స్వామి, సెక్షన్ సూపరింటెండెంట్ రమాదేవి, సహాయ సిబ్బంది శ్రవణ్ పాల్గొన్నారు.

## బర్డ్ ఫ్లూపై అవగాహన కల్పించాలి

### డిప్యూటీ డీఎంహెచ్ఓ మోహన్ సింగ్



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కాశిబుగ్గ, చింతల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను డిప్యూటీ డీఎంహెచ్ఓ, టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ మోహన్ సింగ్ శనివారం టీబీ నోటిఫికేషన్ అండ్ ట్రీట్మెంట్ కార్డ్స్ ను వెరిఫై చేశారు. ఏసీఎఫ్ క్యాంప్స్ నిర్వహించి నోటిఫికేషన్ పెంచాలని సూచించారు. అడల్ట్ బీసీజీ వాక్సినేషన్ రిజిస్ట్రేషన్ ను టీబీ బిన్ లో త్వరగా ఎంటర్ చేయాలన్నారు. ప్రస్తుతం బర్డ్ ఫ్లూ ఎక్కువ విస్తరిస్తుంది. కాబట్టి, బర్డ్ ఫ్లూకి సంబంధించిన అవేర్ నెస్ క్యాంప్స్ నిర్వహించి వైద్యాధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే మిగతా 100 శాతం నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్ ఇన్ టైంలో కంప్లీట్ చేయాలని, హెల్త్ ఇండికేటర్స్ చెక్ చేసి ఇంప్రూవ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చింతల్, కాశిబుగ్గ వైద్యాధికారులు దిలీప్, కిరణ్, ఫార్మసిస్టు జోత్స్న, నర్సింగ్ ఆఫీసర్లు స్వప్న, సబిత, ల్యాబ్ టెక్నీషియన్ చంద్ర కిరణ్, అకౌంటెంట్ ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లా కేంద్రంగా వందలాది మంది దివ్యాంగులకు ఆశాకిరణంగా నిలుస్తున్న మల్లికాంబ మనోవికాస కేంద్రంలో కంప్యూటర్స్ లో డిగ్రీ చేస్తున్న వారి కోసం హనుమకొండ బాలసముద్రంలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ను చైర్మన్ రామ్ లీలా, సభ్యులు నిఖిల్, కళ్యాణ్ లతో కలిసి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ కంప్యూటర్ ల్యాబ్ శారీరక, మానసిక సవాళ్లను ఎదుర్కొంటున్న అనేక మంది విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడనుంది. పేదవారిలో శివుణ్ణి దర్శించుకొమ్మని స్వామి వివేకానంద చెప్పాడు. కానీ, దివ్యాంగుల్లో దేవుణ్ణి దర్శించుకొమ్మని తమ సేవల ద్వారా సమాజానికి సందేశం అందిస్తున్న మల్లికాంబ మనోవికాస కేంద్రం మనకు ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. ఇలాంటి ఉన్నతమైన కార్యక్రమంలో మమ్మల్ని భాగస్వాములను చేయడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. గువ్వ రాజేష్, సతీష్ రెడ్డి, రూప్ సింగ్, గణేష్, రేవంత్ లు పాల్గొన్నారు.

# తెలుగు వెలుగు ఉగాది పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉగాది పండుగను పురస్కరించుకుని వివిధ రంగాలలో కృషి చేసిన, సేవలందించిన వారికి ఉగాది పూర్ణకుంభ, మహానంది, బుద్ధ పూర్ణిమ, నాట్య మయూరి, నటరాజ పురస్కారాలు అందించనున్నట్లు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్, జాతీయ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, కార్య నిర్వహణ కమిటీ చైర్మన్ డాక్టర్ వలబోజు మోహన్ రావు, కన్వీనర్ తుమ్మనపల్లి పూర్ణచంద్రాచార్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా, మహారాష్ట్ర, పాండిచ్చేరి రాష్ట్రాలకు చెందిన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈవెంట్ మేనేజర్లు, డాన్స్ మాస్టర్లు, యాంకర్లు, సాహిత్యం, రచన, కవులు, కళాకారులు, సంగీతం, నృత్యం, భరతనాట్యం, కూచిపూడి, కోలాటం, చిత్రలేఖనం, శిల్పి, నాటకం, జానపదం, మిమిక్రీ, అవధానం, విద్య, వైద్య, ఇంద్రజాలం, ముఖాభినయం, హరికథ, ఒగ్గుకథ ,బుర్రకథ, రంగస్థలం కళాకారులు, వాస్తు, జ్యోతిష్యం, భక్తి, పురోహితం, యోగా, క్రీడలు, సామాజిక సేవ, షార్ట్ ఫిలిం, పర్యావరణం పరిరక్షణ, సైన్స్ అండ్ టెక్నాలజీ, డోలక్, హార్మోనియం, భజన, కళలు, వ్యవసాయం, కరాటే, మ్యాజిక్, టీవీ నాటక కళాకారులు, యువజన, మహిళ సంఘాలు ఉపాధ్యాయ, ఉద్యోగ, విద్యార్థి, గ్రామీణాభివృద్ధి తదితర రంగాలలో ప్రతిభావంతులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. అర్హులైన వారు మార్చి 20లోగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం తెలంగాణలో ఏప్రిల్ 13న హైదరాబాద్ లో,ఆంధ్రప్రదేశ్ లో ఏప్రిల్ 20న విశాఖపట్నంలో జరుగునని తెలిపారు. మరిన్ని వివరాలకు 9494400158, 9100174351 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

# ఉర్సు ఉత్సవాల్లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** మండల కేంద్రంలోని రాయగూడెం గ్రామంలోని దర్గా హాజ్రత్ ఖాదర్ షా బాపు సైలనీ హార్మనీ ఉర్సు ఉత్సవాలకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గంధం సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఉర్సు ఉత్సవాలు మత సామరస్యతకు ప్రతీకలన్నారు. అన్ని వర్గాల ప్రజలు కులమతాలకు అతీతంగా దర్గాల వద్ద ప్రార్ధనలు జరుపుకుని తమ కోరికలను నెరవేర్చుకుంటారని తెలిపారు. దర్గా అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని దర్గా నిర్వాహకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ముస్లిం మత పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీటీఓ గంధం లక్ష్మీకి ఆత్మీయ వీడ్కోలు




**వరంగల్ వాయిస్, హనుమకొండ:** వరంగల్ జిల్లా డిస్టిక్ ట్రాన్స్ పోర్ట్ ఆఫీసర్ గంధం లక్ష్మీకి ఆఫీస్ సిబ్బంది ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. గంధం లక్ష్మీ ఆఫీస్ పరంగా అప్లికేంట్స్, సీనియర్ సిటిజన్స్, వికలాంగులకు త్వరత్వరగా సేవలంది ప్రజల మన్నలు పొందారు. వృత్తి పరకంగా సహాయ సహకారాలు అందించినందుకుగాను ఆఫీస్ సిబ్బంది, హోమ్ గార్డ్స్, సెక్యూరిటీ గార్డ్స్ కృతజ్ఞతలు తెలిపారు.

# ముందస్తుగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- వృక్షార్చన పోస్టర్ ఆవిష్కరించిన నన్నపునేని

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ తూర్పులో ముందస్తుగా కేసీఆర్ జన్మదిన వేడుకలు, వృక్షార్చన పోస్టర్ ను మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆవిష్కరించి మొక్కను నాటారు. ఈ నెల 17 న తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా రాష్ట్రం, దేశంతో పాటు సమస్త భూగోళాన్ని నివాసయోగంగా మార్చాలని సంకల్పంతో గ్రీన్ ఇండియా చాలెంజ్ పేరుతో మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ నిర్వహిస్తున్న ఈ మహోత్తర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త పాల్గొని మూడు మొక్కలు నాటలానే ఈ కార్యక్రమం పోస్టర్




ను ఉర్సు నాగమయ్య దేవస్థానంలో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆవిష్కరించారు. అనంతరం మొక్కలను నాటి సెల్ఫీ తీసి కార్యకర్తలకు ఈ కార్యక్రమం గురించి వివరించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ ఈ నెల 17న కేసీఆర్ జన్మదిన సందర్భంగా జోగినపల్లి సంతోష్ కుమార్ పిలుపునిచ్చిన మహా వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా వరంగల్ తూర్పులోని ప్రతి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఆ రోజు మూడు మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ టి.రమేష్ బాబు, మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకురాలు, యూత్ నాయకులు, ముఖ్య నాయకులు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బాధ్యతతో పని చేయండి

## కేయూ వీసీ ఆచార్య ప్రతాప్ రెడ్డి




**వరంగల్ వాయిస్, కేయూ :** "బాధ్యతతో పని చేయండి"అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం విశ్వవిద్యాలయ కమిటీ హాల్ లో తెలంగాణా రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చే కాకతీయ విశ్వవిద్యాలయానికి కేటాంచిన జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగులకు నియామక పత్రాలు అందచేస్తూ ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. క్రమశిక్షణ, విధేయతతో పని చేయాలని, సర్వీస్ రూల్స్ పై మంచి పట్టు సాదించాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ కాకతీయ విశ్వవిద్యాలయానికి 10 మంది జూనియర్ అసిస్టెంట్లను డిసెంబర్ నెల లో నియమించినట్లు, వారిలో 8 మంది తమ ధ్రువపత్రాల పరిశీలనలో పాల్గొన్నారని వారిలో ఆరుగురు రిపోర్ట్ చేసినట్లు, వీరు నల్గొండ, కరీంనగర్, ఖమ్మం, వరంగల్ ప్రాంతానికి చెందిన వారుగా తెలిపారు. ఎక్కువ మంది బీటెక్ పూర్తి చేశారని, వీరిని అడ్మినిస్ట్రేషన్ టీచింగ్, అడ్మినిస్ట్రేషన్ నాన్ టీచింగ్, అకౌంట్స్, ఆడిట్, అకాడమిక్, యూనివర్సిటీ పీజీ కాలేజీ, ఖమ్మంకు పోస్టింగ్ లు ఇచ్చినట్టు తెలిపారు. నూతన ఉద్యోగులు సమయపాలన, నిజాయతి, గోప్యత, నిబద్ధతతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ రిజిస్ట్రార్లు సీహెచ్ ప్రణయ కుమార్, డాక్టర్ పృథ్వీ రాజు వల్లాల, పర్యవేక్షకులు శ్రీనివాస్, పి.నర్మద తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి చేయూత



**వరంగల్ వాయిస్, నెక్కొండ :** మండల కేంద్రంలోని జడ్పీఎస్ ఎస్ స్కూల్ లో విద్యాభ్యాసం చేసిన 2003-2004 సంవత్సర క్లాస్ మెంట్స్ బ్యాచ్ అందరూ ఏకమై నెక్కొండ గ్రామానికి చెందిన క్లాస్ మెంట్ పోరండ్ల రాజు అప్పుల బాధతో పాయిజన్ తీసుకొని మరణించారని తెలిసి వారి కుటుంబానికి అండగా నిలబడ్డారు. రూ. 41,000 పోరండ్ల రాజు కుమార్తె దీవెన (15) పేరు మీద పోస్ట్ ఆఫీసులో ఫిక్స్డ్ డిపాజిట్ చేసి అందజేశారు. గతంలో కూడా మిత్రులందరూ కలిసి మిత్రుడు మచ్చ రమేష్ మరణిస్తే రూ.40000, మూడు కుమారస్వామి మరణిస్తే రూ.40000, బొంత శ్రీనివాస్ మరణిస్తే రూ.35000 వారి పిల్లల పేరు మీద ఫిక్స్డ్ డిపాజిట్ చేయడం జరిగింది. అలాగే భూక్య హేమచందర్ మిత్రుడికి బ్రెయిన్ స్ట్రోక్ వస్తేకూడా రూ. 40000 హాస్పిటల్ ఖర్చులకు అందించి ఆపదలో ఆదుకున్నారు. స్నేహం అనేది చదువుకున్న రోజుల్లో అయిపోయేది కాదని, బ్రతికున్నంతవరకు తోడుగా నీడగా కలకాలం తోడుండేదని వారు నిరూపిస్తున్నారు. స్నేహితుల కష్టకాలంతో ఆదుకుంటూ ఒకరికి ఒకరు తోడుగా ఉంటూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్న 2003-04 ఎస్సెస్సీ బ్యాచ్ ను పలువురు అభినందిస్తున్నారు.

# మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** తమ విధుల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం కాంప్లెక్స్ పనుల నిమిత్తం మండల విద్యానరుల కేంద్రానికి వస్తున్న క్రమంలో ఇద్దరు సీఆర్పీలు రమేష్, శ్రీనివాస్ మెదక్ జిల్లా చేగుంట మండల పరిధిలోని కర్నపల్లి వద్ద ఆటో ఢీ కోనడంతో అక్కడిక్కడే రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారి మృతికి సంతాపంగా శనివారం జనగామ జిల్లా రఘునాథపల్లి మండల సమగ్రశిక్ష ఉద్యోగులు మండల విద్యా వనరుల కేంద్రం వద్ద నల్ల బ్యాడ్జీలతో నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా టీసీఆర్పీఎ-టీఎస్ జనగామ జిల్లా అధ్యక్షుడు, టీఎస్ఎస్ సీఈఎ రాష్ట్ర నాయకులు యెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు టీసీఆర్పీఎ-టీఎస్ జనగామ జిల్లా పక్షాన శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు ఏటా తమ విధుల్లో భాగంగా ప్రాణాలు కోల్పోయిన, ఏ ప్రభుత్వం కూడా కనీసం దహనసంస్కారాలకు ఆర్థిక సహాయం అందించలేని పరిస్థితిలో దుర్భరమైన జీవితాలను అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పక్క రాష్ట్రం( ఏపీ)లో సమగ్ర శిక్ష ఉద్యోగి ప్రమాదంలో మరణిస్తే రూ. 5లక్షలు, సాధారణ మరణానికి రూ.2లక్షలు, దహనసంస్కారాలకు రూ.25వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తున్న, ఇక్కడ ఎలాంటి ఆర్థిక భరోసా లేకపోవడం శోచనీయమన్నారు. ఇకనైనా ప్రభుత్వం వారి



కుటుంబానికి బాసటగా ఉండదెందుకు రూ.30లక్షల ఆర్ధిక సహాయం చేయాలని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి అదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఐఎస్ కోఆర్డినేటర్ సమ్మయ్య, కంప్యూటర్ ఆపరేటర్ రమాదేవి, ఐఈఆర్పీ మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎఫ్ ఒలంపియాడ్‌లో విద్యాధరి విద్యార్థుల ప్రతిభ

- జిల్లా స్థాయి సైన్స్ పోటీల్లో ముగ్గురికి అవార్డ్స్
- విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ అపర్ణ, డైరెక్టర్ వెంకటేశ్వరరావు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ (SRF) నిర్వహించిన రాష్ట్ర స్థాయి ప్రతిభా పోటీల్లో హనుమకొండ విద్యాధరి స్కూలుకు చెందిన ముగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయిలో రాణించారు. గత నెలలో జరిగిన రాష్ట్రస్థాయి ఒలంపియాడ్ పరీక్షల్లో సత్తా చాటి సైన్స్ విభాగంలో విద్యాధరి స్కూల్ కు చెందిన ముగ్గురు విద్యార్థులు పులికంటి ఆశ్రీక, సాయి సహస్ర, సిరి చందనలు జిల్లా స్థాయి





విభాగంలో ఉత్తమ ప్రతిభ చాటి అవార్డులను అందుకున్నారు. ఈ అవార్డులను ఇవాళ కాకతీయ యూనివర్సిటీలోని ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి, ఎస్వీఎస్ విద్యాసంస్థల చైర్మన్ తిరుమల్ రావు, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి–రవీందర్, ఎస్ఆర్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ అమరేష్, చిర్ర రాజు చేతుల మీదుగా అందజేశారు. పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ప్రతిభ చాటడంపై విద్యాధరి ప్రిన్సిపాల్ వైవీ అపర్ణ, డైరెక్టర్ వెంకటేశ్వరరావు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు చంద్రకళ, సిబ్బంది పాల్గొన్నారు.

# ముందస్తు జాగ్రత్తలతో వంటగ్యాస్ ప్రమాదాలు నివారించొచ్చు




◆ తెలంగాణ ఎల్పీజీ డీలర్ల సంఘం అధికార ప్రతినిధి పీవీ. మదన్ మోహన్

**వరంగల్ వాయస్, హుజురాబాద్ :** వంటగ్యాస్ ప్రమాదాల నివారణకు గ్యాస్ వాడకందారులు తగిన అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ ఎల్పీజీ డీలర్ల సంఘం అధికార ప్రతినిధి, అంబుజా గ్యాస్ ఏజన్సీస్ అధినేత పీవీ. మదన్ మోహన్ కోరారు. శనివారం హుజూరాబాద్ క్యాంప్ ప్రాంతంలోని మైనారిటీల ఆశ్రమ పాఠశాలలో ఐఓసీయల్ దేశవ్యాప్తంగా చేపట్టిన "ప్రేరణ" కార్యక్రమంలో భాగంగా వంటగ్యాస్ వాడకం జాగ్రత్తలు అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. తరచుగా జరిగే వంటగ్యాస్ ప్రమాదాలు కేవలం వాడకందారుల అవగాహన లోపం వల్ల జర్గుతున్నాయని తెలిపారు. దైనందిన జీవితంలో ఎల్పీజీ వాడకం ఒక భాగమని వాడే విధానంలో మరింత అవగాహన అవసరమని సూచించారు. విద్యార్థులకు గ్యాస్ వాడకంపై అవగాహన కలిగితే ఈ అంశాన్ని తమ కుటుంబీకులకు చేరవేసే అవకాశాలు ఉన్నందున ప్రేరణ ద్వారా వంటగ్యాస్ భద్రత ప్రమాదాల నివారణ కార్యక్రమాలు విద్యార్థులకు అందిస్తున్నామని ఆయన తెలిపారు. వంటగ్యాస్ రాయితీ పొందేవారు కచ్చితంగా ఈకేవైసీ గ్యాస్ ఆఫీసు వద్ద లేదా ఇండియన్ ఆయిల్ సైట్ ద్వారా చేసుకోవాలని కోరారు. గ్యాస్ లీకేజి సమస్యలకు 1906 (24×7)టోల్ ఫ్రీ నంబరుకు ఫిర్యాదు చేయాలని, నాణ్యత ప్రమాణాలు లేని రబ్బరు ట్యూబ్ వాడరాదని, ఐదు సంవత్సరాల కాలపరిమితి గల సురక్ష రబ్బరు ట్యూబ్ వాడాలని, దీనిపై తయారీ, కాలపరిమితి తేదీ ముద్రించబడి ఉంటుందని పేర్కొన్నారు. కాలపరిమితి దాటిన రబ్బరు ట్యూబ్ స్థానే నూతన రబ్బరు ట్యూబ్ కొనగోలు చేసి ప్రమాద భీమాకు అర్హత పొందాలని ఆయన కోరారు. వంటగదిలో తప్పక కిచెన్ ప్లాట్ ఫాం, సరియైన వెలుతురు, గాలి పోయేందుకు వీలుగా కిటకీలు ఉండాలని, మండే వస్తువులను వంటగదిలో ఉండరాదని, గ్యాస్ లీకేజీ సమయంలో విద్యుత్ పరికారాలను వాడరాదని తెలిపారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వంటగ్యాస్ మంటలు సంభవించే సందర్భంలో దానిని నియంత్రణకు ఫైర్ లెర్క్ సాంకేతిక పరిజ్ఞాన సంస్థ ఆమోదంతో బ్రాండ్స్ డాడీ అగ్నినియంత్రణ పరికరాన్ని అందుబాటులోకి తెచ్చిందని దానిని విధిగా కస్టమర్లు కలిగి ఉండాలని సూచించారు. దీనిని రెగ్యులేటర్ వద్ద అమర్చాలని కాలపరిమితి ఐదేళంలె... దీని ఆ కంపనీ ఐదు లక్షల ప్రమాద బీమా వర్తింప చేసినట్టుగా మదన్ మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలముఖ్య సమన్వయకర్త రాము, సమన్వయకర్త ఇమ్తియాజ్, గ్యాస్ మేనేజర్ దేవేందర్ రెడ్డి, సిబ్బంది శరత్, సాగర్, అన్వేశ్, కుమార్,పాల్గొన్నారు.

# బీసీ జనాభా లెక్కలపై రాద్ధాంతం చిల్లర రాజకీయం

- జాతీయ అధ్యక్షుడు తీగల ప్రదీప్ గౌడ్

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** కుల గణనలో బీసీల జనాభా తగ్గిందని జరుగుతున్న రాద్ధాంతం ఒక చిల్లర పంచాయతీ అని, నాయకుల ప్రయోజనాల కోసమే బీసీ ప్రజలను రెచ్చగొడుతున్నారని బీసీ రక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు తీగల ప్రదీప్ గౌడ్ దుయ్యబట్టారు. 2014లో కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేతో పోల్చి 5శాతం బీసీ జనాభా తగ్గిందని ఆరోపించడం అశాస్త్రీయమన్నారు. సర్వే వివరాలను లోపాలను అధ్యయనం చేసే విధానం ఇది కాదని మండిపడ్డారు. అధికారికంగా బీసీల జనాభాను ప్రకటించిన సందర్భమే ఈ దేశంలో ఎక్కడ లేనపుడు ఈ వివరాలను గుడ్డిగా వ్యతిరేకించడం తప్పని తెలిపారు. కుల గణనలో లోపాలు లేకపోలేదు కానీ, కులగణనే తప్పని వాదించడం సిగ్గుచేటన్నారు. ఎస్సీ వర్గీకరణలో లోపాలున్నాయని నిరసన తెలుపుతూనే ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ బిల్లుని స్వాగతించారన్నారు. లోపాలను సవరించడానికి ప్రభుత్వం మళ్లీ పూనుకోవడం గొప్ప విషయమని, ప్రజలు ఆషామాషీగా తీసుకోకుండా కుల గణనకు సహకరించాలన్నారు. 5శాతం జనాభా తగ్గిందనే భావన ఉన్నప్పటికీ రిజర్వేషన్లను సాధించుకోవడం ఎలా అనేదానిపైనే మన దృష్టి ఉంటే బాగుంటుందన్నారు. బీజేపీ పట్టి బీసీ ముఖ్యమంత్రి అని చెప్పినప్పటికీ ఈ రాష్ట్రంలో రెడ్డి ముఖ్యమంత్రి కావడానికే బీసీ లు మ్యాండేట్ ఇచ్చారని విషయం మరిచిపోకూడదన్నారు. దీనికి కారణం బీసీ నాయకత్వ లోపమే తప్ప బీసీ ప్రజలది తప్పు కాదన్నారు. కుల గణనలో నిజంగానే కుట్ర జరిగి 5శాతం జనాభా తక్కువగా చూపించబడితే, దాన్ని ఎలా తెచ్చుకోవాలో కష్టమేమి కాదన్నారు. అయితే ప్రస్తుతం రాష్ట్రం కొందరు నాయకులు చేస్తున్న చిల్లర రాజకీయాల కారణంగా దేశంలో కుల గణన అంటే ప్రభుత్వాలు భయపడేలా చేస్తున్నారని ఆరోపించారు. ఈ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను కలుపుకొని రాజ్యాధికారం కోసం ప్రయాణం చేసే నూతన రాజకీయ వేదిక అవసరం ఉందన్నారు.



# అక్రమ గుట్కా పట్టివేత

## రూ. 10,920 గుట్కా స్వాధీనం



**వరంగల్ వాయిస్, కాజీపేట :** హనుమకొండ కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎటువంటి అనుమతి లేకుండా అక్రమంగా గుట్కా విక్రయిస్తున్న వారిపై శనివారం విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ బృందం బాట్తేనా జేమ్స్ (26) పాన్‌షాప్ బిజినెస్, వడ్డెపల్లి వాసిని పట్టుకొని రూ.10,920 విలువ గల గుట్కాను స్వాధీనం చేసుకున్న అనంతరం నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న ఆస్తిని తదుపరి చర్యలకు కాజీపేట పోలీసులకు అప్పగించారు. ఈ దాడిలో టాస్క్ ఫోర్స్ ఇన్ స్పెక్టర్ జి.బాబులాల్, టాస్క్ ఫోర్స్ బృందం, కాజీపేట పోలీసులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్, రేగొండ :** చల్లగరిగె కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సోమిడి రఘుపతి తల్లి చనిపోయిన విషయం తెలుసుకొని శనివారం భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు వారి కుటుంబాన్నిపరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, చల్లగరిగె గ్రామ కమిటీ అధ్యక్షుడు బండి రాజు, గౌరవ అధ్యక్షులు నల్ల రాజిరెడ్డి, మండల సీనియర్ నాయకులు మేరుగు సంపత్ కుమార్, మండల నాయకులు గుండెపు రెడ్డి రవీందర్ రెడ్డి, గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీపతి అశోక్, కొల్లూరి అశోక్, దూడపాక శ్రీనివాస్, మామిడి లింగయ్య పాల్గొన్నారు.

# తాగునీటి ఎద్దడి లేకుండా చూస్తా

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి



**వరంగల్ వాయిస్, పాలకుర్తి :** పాలకుర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు రాబోయే వేసవి కాలంలో తాగునీటి సమస్యలు ఎదురుకాకుండా ఉండేందుకు, నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి మిషన్ భగీరథ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా, ఎమ్మెల్యే అధికారులను గ్రామాల వారీగా తాగునీటి సరఫరా పరిస్థితులను సమీక్షించి, అవసరమైన చోట్ల మరమ్మత్తులు, నిర్వహణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే, నీటి నిల్వలను పర్యవేక్షించి, అవసరమైనప్పుడు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మిషన్ భగీరథ అధికారులు, ఎమ్మెల్యే ఆదేశాల మేరకు, తాగునీటి సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వేసవి కాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, నిరంతర నీటి సరఫరా అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ చర్యల ద్వారా, పాలకుర్తి నియోజకవర్గంలోని గ్రామాల ప్రజలు రాబోయే వేసవి కాలంలో తాగునీటి సమస్యలు ఎదుర్కోకుండా ఉండే అవకాశం ఉందంటున్నారు.

# గొప్ప దార్శనికుడు సంత్ సేవాలాల్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బంజారాల ఆరాధ్య దైవమైన శ్రీ శ్రీ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ములుగు రోడ్డులోని టీజీ ట్రాన్స్కో సీఈ జోనల్ కార్యాలయ ప్రాంగణంలో టీజీ ట్రాన్స్ కో ఎస్టీ అసోసియేషన్ వరంగల్ జోన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ సద్గురు సేవాలాల్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం టీజీ ట్రాన్స్ కో ఎస్టీ అసోసియేషన్ వరంగల్ జోన్ అధ్యక్షుడు వాంకుడోత్ రాజానాయక్ మాట్లాడుతూ బంజారాల్లో సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక చైతన్యాన్ని, దేశభక్తిని నింపిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. వీరుడిగా, సంఘ సంస్కర్తగా, దార్శనికుడిగా, వైతాళికుడిగా ప్రజల హృదయాల్లో సజీవంగా నిలిచిపోయిన గొప్ప వ్యక్తి సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా నివాళులర్పించారు. సేవాలాల్ జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషకరమని తెలిపారు. ఎస్టీ అసోసియేషన్ ఎన్పీడీసీఎల్ కంపెనీ సెక్రటరీ అజ్మీర శ్రీరామ్ నాయక్, సీఈ 400 కేవీ పుల్లయ్య, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, మోహన్, బోజ్యా, రవికుమార్, తిరుపతి, ప్రసాద్, చంద్రకళ, గిరిజన ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్

**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. సంత్ సేవాలాల్ సేవా సమితి అధ్యక్షుడు బాలు నాయక్ స్థానిక శివాలయంలో సేవాలాల్ స్వామి వారికి, మాతా జగదాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు భోగ్ బండార్ పూజను నిర్వహించారు. నేటి యువత శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ సూచించిన మార్గంలో సత్ప్రవర్తనతో మెలిగి నడుచుకోవాలని గోర్ బంజారా జాతి ఔన్నత్యాన్ని ఈ భారత వానికి చాటి చెప్పాలని అన్నారు.



# ఒలంపియాడ్‌లో ఎస్ఎంఆర్ విద్యార్థికి రాష్ట్ర స్థాయి అవార్డు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** శ్రీనివాస్ రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఒలంపియాడ్ సైన్స్ విభాగం లో హనుమకొండ నక్కల గుట్ట ఎస్ఎంఆర్ స్కూల్ విద్యార్థి అర్షం హిమాన్వి లిండా రాష్ట్ర స్థాయిలో 3వ స్థానం లో నిలిచింది. శనివారం కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియంలో ఎస్ఆర్ఎఫ్ ఒలంపియాడ్ లో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కె. ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా అర్షం హిమాన్వి లిండా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎంఆర్ స్కూల్ కరస్పాండెంట్ ముక్తీశ్వర్, ఉపాధ్యాయులు హిమాన్విని అభినందించారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు

➲ హాజరైన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండల పరిధిలోని కల్లెడ గ్రామంలో పర్వతగిరి మండల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. తొలుత బంజారా సోదరులు శాలువా పూలదండలతో ఎమ్మెల్యే నాగరాజును సత్కరించారు. అనంతరం బంజారా సోదర, సోదరమణులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ బంజారాల ఆరాధ్య దైవమని, సేవాలాల్ మహరాజ్ బోధనల ద్వారా బంజారా జాతి పురోగమిస్తుందన్నారు. ప్రతీ లంబాడీ, గిరిజన బిడ్డ కూడా సేవాలాల్ బోధనలు ఆచరిస్తూ మహోన్నతమైన స్థానాన్ని చేరాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర బంజారా అధ్యక్షుడు బాబూసింగ్ చౌన్ మహరాజ్, జిల్లా కిసాన్ సెల్



అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్రావు, మండలాధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ గొర్రె దేవేందర్, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, బంజారా సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

# సేవాలాల్ వారసత్వాన్ని, ఆదర్శాలను పుణికిపుచ్చుకోవాలి

■ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి

**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** సేవాలాల్ మహారాజ్ వారసత్వాన్ని, ఆదర్శాలను పుణికిపుచ్చుకావాలని బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. శనివారం గ్రేటర్ వరంగల్ 2వ డివిజన్, గుండ్ల సింగారంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో మాజీ ఎంపీ సీతారాం నాయక్, స్థానిక కార్పొరేటర్ రవి నాయక్ లతో కలిసి ఏనుగుల రాకేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంజారా జాతిని జాగృతం చేయడం కోసం జీవితాన్ని దార పోసిన ధన్య జీవి సంత్ శ్రీ సంత్ సేవా లాల్ మహారాజ్ అన్నారు. సంచార జీవనం సాగిస్తూ జీవించే బంజారాలను ఏకం చేసి సమాజంలో గుర్తింపును తీసుకొచ్చారు. బంజారాల అభివృద్ధి సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు శ్రీ సేవాలాల్ మహారాజ్ వారి బోధనలు అందరికి స్ఫూర్తిదాయకమన్నారు. ప్రపంచ నాగరికతలో బంజారా సంస్కృతి ఎంతో ప్రత్యేకమైనది. ప్రకృతి ఆరాధనతో పెనవేసుకున్న ఈ సంస్కృతి లోకకళ్యాణం కు దోహదపడుతుందన్నారు. వ్యవసాయం, గోవుల



పెంపకం, చెట్లను పూజించడం, ప్రకృతిని పూజించే గొప్ప సంస్కృతి భారతీయ సాంప్రదాయ విలువలను పెంచింది. ఈ సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడడానికి సేవాలాల్ మహారాజ్ ఎంతగానో కృషి చేశారు. సాధారణంగా అద్దంలో అందాన్ని చూసుకుంటే, ఆ అద్దాలతోనే అందంగా వస్త్రధారణ ధరించే గొప్ప సంస్కృతి బంజారాల సొంతమన్నారు. సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజాన్ని సంస్కరించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి మీద ఉంది, బంజారా బిడ్డల మీద మరింత ఉందన్న విషయాన్ని గ్రహించాలన్నారు.

# ఎస్ఆర్ఎఫ్ ఒలంపియాడ్‌లో సత్తా చాటిన స్టూడెంట్స్

➲ సంస్థ రెండు దశాబ్దాల సేవలు భేష్
➲ కేయూ వీసీ ఆచార్య కె.ప్రతాప్ రెడ్డి
➲ రాష్ట్ర, జిల్లా స్థాయి విజేతలకు అవార్డుల ప్రదానం
➲ ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**వరంగల్ వాయిస్, కేయూ :** శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ (SRF)ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఒలంపియాడ్ పరీక్షల్లో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు సత్తా చాటారని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రతాప్ రెడ్డి అన్నారు. తెలంగాణ బిగ్గెస్ట్ ఒలంపియాడ్ ను గత నెలలో ఎస్ఆర్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించగా గణిత, సైన్సు, ఇతర పోటీల రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి విజేతలకు అవార్డుల ప్రదాన కార్యక్రమం కాకతీయ యూనివర్సిటీలోని ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన వైస్ ఛాన్సలర్ ప్రతాపరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు అవార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా ఎస్ఆర్ఎఫ్ ఆధ్వర్యంలో ఒలంపియాడ్ నిర్వహించడం గొప్ప విషయమని, సమాజ హితం కోసం ఎస్ఆర్ఎఫ్ చేస్తున్న సేవలు భేష్ అని కొనియాడారు. అలాగే పలు రంగాల్లో ప్రతిభ చాటుతున్న ఉపాధ్యాయులను, ఉద్యోగులను గుర్తించి అవార్డులను అందజేయడం ఎస్ఆర్ఎఫ్ ఫౌండేషన్ కే దక్కుతుందని, రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఆర్ఎఫ్



ఒలంపియాడ్ కు వేలాది మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాశారని, వారిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు అవార్డుల పంపిణీ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. భవిష్యత్తులో సమాజం కోసం ఎస్ఆర్ఎఫ్ మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించాలని, ఈ ఒలంపియాడ్ విద్యార్థుల ప్రతిభకు కొలమానంగా నిలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకోగా, ప్రముఖులను గజమాలతో ఎస్ఆర్ఎఫ్ ఫౌండేషన్ ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రర్ రామచందర్, ఏసీపీ పింగళి ప్రశాంత్ రెడ్డి, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్, ఎస్వీఎస్ విద్యాసంస్థల చైర్మన్ తిరుమల్ రావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నారాయణ, జర్నలిజం డిపార్ట్మెంట్ హెడ్ మల్లేశ్వర్, కేయూ పాలకమండలి సభ్యులు చిర్ర రాజు, ఎస్ఆర్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ అమరేష్, మోటే చిరంజీవి, శశి, తుమ్మ శరత్, నిర్వాహకులు పాల్గొన్నారు.







# ఓటీటీలో అకట్టుకుంటున్న అమలాపాల్

## టీచర్ పాత్రపై పలువురి ప్రశంసలు

అమలాపాల్ కీలక పాత్రలో వివేక్ దర్శకత్వం వహించిన మలయాళ చిత్రం 'ది టీచర్'. రెండేళ్ల కిందట థియేటర్లలో విడుదలై మిశ్రమ స్పందనకు పరిమితమైంది. ఇందులో అమలాపాల్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్‌గా కనిపించింది. 2022 డిసెంబర్‌లో థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు మొదట మిశ్రమ స్పందన వచ్చినా తర్వాత పుంజుకుని హిట్ కేటగిరీలో చేరింది. ఇప్పుడు ఓటీటీలో దూసుకుపోతుంది. ఓటీటీ ప్రేక్షకులు ఈ సినిమా విపరీతంగా ఆదరిస్తున్నారు. ఓ టీచర్ తనకు అన్యాయం చేసిన నలుగురు స్టూడెంట్స్ పై ఎలా ప్రతీకారం తీర్చుకుంటుందన్న కథా ఆచఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు వివేక్. పక్కా మలయాళం మార్క్ రివేంజ్ థ్రిల్లర్ మూవీ నెట్ ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. రెగ్యులర్ రివేంజ్ థ్రిల్లర్ సినిమాలకు భిన్నంగా ఈ చిత్రం ఉంటుంది. ఇందులో దేవిక అనే టీచర్ పాత్ర అమలాపాల్‌కు చక్కని ప్రశంసలు తీసుకొచ్చింది. ఊహకందని క్లైమాక్స్ సినిమాకే హైలెట్ అయ్యింది. థ్రిల్లర్, రివేంజ్ థ్రిల్లర్ జానర్ మూవీస్ ఇష్టపడే వారికి ఈ సినిమా ఎక్కువ నచ్చుతుంది. ఇందులో హకీమ్ షా, చెంబన్ వినోద్ జోష్, మంజు పిళ్లై కీలక పాత్రలు పోషించారు. దేవిక (అమలా పాల్) ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్. ఓ రోజు స్కూల్లో ఈవెంట్ తర్వాత ఆమె తిరిగి ఇంటికి వెళ్తుండగా మరుసటి రోజు తన శరీరంపై ఉన్న గాయాలు చూసి షాకవుతుంది. అసలు ఆరోజు తనకు ఏం జరిగిందో తెలుసుకోవడానికి ఓ స్టూడెంట్ ఇంటికి వెళ్లగా.. అక్కడ భయంకరమైన నిజం తెలుస్తుంది. తనకు జరిగిన అన్యాయంపై ఆమె ఎలా పోరాడిరది? కట్టుకున్న భర్త వదిలేసినా అత్త ఇచ్చిన ధైర్యంతో జరిగిన అన్యాయంపై ఎలా ఫైట్ చేసింది. ఆ అన్యాయానికి పాల్పడిన నలుగురు స్టూడెంట్స్‌పై ఎలా ప్రతీకారం తీర్చుకుంటుంది అన్నది కథ.



## తొలి దర్శకత్వంలోనే 100 కోట్ల గ్రాస్..

ఇవాళ సినిమాలు సాధించిన కలెక్షన్స్‌తోనే వాటి సక్సెస్ రేట్‌ను బేరీజు వేస్తున్నారు. నంబర్ ఆఫ్ డేస్‌తో సంబంధం లేకుండా ఆడినన్ని రోజులు ఎంత గ్రాస్ వచ్చిందో చెబుతూ, వాటినే పోస్టర్స్ గా వేసి సినిమా సక్సెస్ కు గీటురాయిగా చెప్పుకుంటున్నారు. శనివారం దర్శకుడు బుచ్చిబాబు సానా బర్త్ డే. డైరెక్టర్ సుకుమార్ శిష్యుడిగా చిత్రసీమలోకి అడుగుపెట్టిన సానా బుచ్చిబాబు 2021లో 'ఉప్పెన' సినిమాతో దర్శకుడిగా పరిచయం అయ్యాడు. తెలుగులో తొలి చిత్రంతోనే వంద కోట్ల గ్రాస్‌ను కలెక్ట్ చేసిన దర్శకుడిగా బుచ్చిబాబు సానా రికార్డ్ సృష్టించారు. సానా బుచ్చిబాబు తెరకెక్కించిన 'ఉప్పెన' చిత్రంతో హీరోగా చిరంజీవి మేనల్లుడు వైష్ణవ్ తేజ్, హీరోయిన్ గా కృతీశెట్టి తెలుగు తెరకు పరిచయం అయ్యారు. తమిళ స్టార్ హీరో విజయ్ సేతుపతి హీరోయిన్ తండ్రిగా కీలక పాత్రను చేశారు. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందించారు. తొలి చిత్రంతోనే గ్రాండ్ విక్టరీని వైష్ణవ్ తేజ్, కృతిశెట్టి, సానా బుచ్చిబాబు అందుకున్నారు. అంతేకాదు... ఈ సినిమా ఆ యేడాది ఉత్తమ ప్రాంతీయ తెలుగు చిత్రంగా జాతీయ స్థాయిలో అవార్డుకు ఎంపికైంది. 'ఉప్పెన' గ్రాండ్ విక్టరీ తర్వాత ఎన్టీఆర్‌తో సానా బుచ్చిబాబు సినిమా ఉంటుందంటూ అప్పట్లో వార్తలు వచ్చాయి. అతనితో పలువురు స్టార్ హీరోలు సైతం సినిమాలు చేయడానికి ఆసక్తి చూపించారని అనుకున్నారు. అయితే సానా బుచ్చిబాబు మాత్రం రామ్ చరణ్‌తో మూవీ చేయడానికి సిద్ధమయ్యారు. ఆ రకంగా ఇప్పుడు రామ్ చరణ్ 16వ చిత్రాన్ని సానా బుచ్చిబాబు తెరకెక్కిస్తున్నాడు.

## ఫస్ట్ నటించిన హీరోతోనే..



తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషలలో వరుస సినిమాల్లో నటించి ఫేమస్ అయ్యింది. పెళ్లి తర్వాత సినిమాలకు పూర్తిగా దూరంగా ఉండిపోయింది. ఒకప్పుడు ఆమె టాలీవుడ్ క్రేజీ హీరోయిన్. అందం, అమాయకత్వం.. అంతకు మించిన అల్లరితనంతో తెలుగులో మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంది. కెరీర్ మంచి ఫాంలో ఉన్నప్పుడే తన ఫస్ట్ మూవీ హీరోను ప్రేమించి పెళ్లి చేసుకుంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? ఆ హీరోయిన్ మరెవరో కాదు.. జెనీలియా. 1987 ఆగస్ట్ 5న ముంబైలో జన్మించిన ఈ అమ్మడు తురేa మేరీ కసమ్ (నువ్వే కావాలి రీమేక్) సినిమాతో కథానాయికగా బాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఈ సినిమాలో బీటౌన్ స్టార్ రితేష్ దేశ్ ముఖ్ హీరోగా నటించాడు. ఈ సినిమా సమయంలోనే ఇద్దరి మధ్య ఏర్పడిన పరిచయం కాస్త ప్రేమగా మారింది. వీరిద్దరు పెద్దల సమక్షంలో పెళ్లి చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో సిద్ధార్థ్ నటించిన బాయ్స్ సినిమాతో సౌత్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమా తర్వాత తెలుగు, తమిళంలో వరుస ఆఫర్స్ అందుకుని తక్కువ సమయంలోనే స్టార్ స్టేటస్ సొంతం చేసుకుంది. సిద్ధార్థ్ హీరోగా నటించిన బొమ్మరిల్లు సినిమాతో జెనీలియా క్రేజ్ ఒక్కసారిగా మారిపోయింది. ఇందులో తన అద్భుతమైన నటనతో మెప్పించింది. పెళ్లి తర్వాత చాలా కాలం సినిమాలకు దూరంగా ఉన్న జెనీలియా ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇస్తుంది.


## రూ.100 కోట్ల బడ్జెట్‌లోకి ..

యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య, సాయి పల్లవి హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం తండేల్. ఈ చిత్రానికి బ్లాక్ బస్టర్ డైరెక్టర్ చందూ మొండేటి దర్శకత్వం వహించారు. ఫిబ్రవరి 07 ఈ మూవీ భారీ అంచనాల మధ్య రిలీజ్ అయింది. ప్రస్తుతం పాజిటివ్ టాక్ తో దూసుకెళ్తోంది. విడుదలైన రెండు రోజుల్లోనే దాదాపు రూ.41కోట్లకు పైగా వసూలు చేసి రికార్డు నమోదు చేసిందీ మూవీ. అయితే తాజాగా 8 రోజుల్లోనే ఈ మూవీ రూ. 95.20 కోట్ల వసూళ్లు రాబట్టి బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్ సొంతం చేసుకుంది. ఈ వీకెండ్ లోనే రూ. 100 కోట్లు కొల్లగొడుతుందని చిత్ర యూనిట్ అంచనా వేస్తోంది. దీంతో చైతూ రూ. 100కోట్ల క్లబ్ లోకి చేరనున్నట్లు సమాచారం అందుతోంది.



## రష్మికపై కన్నడిగుల మండిపాటు

సొంత ఊరు చెప్పుకోవటానికి ఏంటీ సమస్య? పుష్ప సినిమాతో నేషనల్ క్రష్ మార్క్ తెచ్చుకుంది కన్నడ బ్యూటీ రష్మిక మందన్న. 'పుష్ప–2'తో పాన్ ఇండియా క్రేజ్‌ను దాటుకుపోయింది. ఇప్పుడు సౌత్‌తోపాటు నార్త్‌లోనూ హవా కొనసాగిస్తోంది. శుక్రవారం విడుదలైన 'ఛావా'తో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవల ముంబయిలో జరిగిన ఓ ఈవెంట్‌లో ఆమె చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. ఆ వ్యాఖ్యలకు కన్నడిగులు రష్మికపై మండిపడుతున్నారు. ''నేను హైదరాబాద్ నుంచి వచ్చాను. ఇక్కడి ప్రేక్షకులు నాపై చూపిస్తోన్న ప్రేమాభిమానాలు చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉంది'' అని ఆమె అనడం ప్రస్తుతం చర్చనీయాంశమైంది. ప్రస్తుతం కర్ణాటకలో దీనిపై చర్చ నడుస్తోంది.. ఆమె వ్యాఖ్యలను పలువురు కన్నడ వాసులు తప్పుపడుతున్నారు. ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సోషల్‌మీడియాలో పోస్టులు పెడుతున్నారు. 'విరాజ్‌పేట్ రష్మిక సొంతూరు. హైదరాబాద్‌కు ఎప్పుడు వచ్చింది? ఈ విషయం మాకు తెలియలేదు..!', 'వేరే ప్రాంతాలకు వెళ్లినప్పుడు సొంతూరు గురించి చెప్పడానికి వచ్చిన సమస్య ఏమిటి?' అంటూ పలువురు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. గతంలో కన్నడిగులు ఆమెపై మండిపడ్డ సందర్భాలున్నాయి. కర్ణాటక, కొడగు జిల్లా విరాజ్‌పేటకు చెందిన రష్మిక 'కిరిక్ పార్టీ'తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు రష్మిక.





# ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి

- హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
- సంగెంలో కుడా చైర్మన్ ఇనగాల

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవం, మహాభోగ్ భండారో కార్యక్రమం శనివారం ఉదయం హనుమకొండలోని గిరిజన భవన్ లో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముందుగా హనుమకొండ పబ్లిక్ గార్డెన్ నుంచి గిరిజన భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం గిరిజన భవన్ లో జరిగిన కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ముఖ్య అతిథిగా పాల్గొని సంతు సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి సంరక్షణ, అడవులను కాపాడుకోవడం, అన్ని సామాజిక వర్గాల సమానత్వం కోసం సేవాలాల్ కృషి చేశారన్నారు. వారి ఆశయాలను మనమందరం అనుసరించాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ రాథోడ్, కాజీపేట తాసీల్దార్ బావ్ సింగ్, హనుమకొండ తాసీల్దార్ శ్రీపాల్ రెడ్డి, సేవాలాల్ ఉత్సవ కమిటీ సభ్యులు, గిరిజన సంఘ నాయకులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**సంగెంలో ఇనగాల..**

సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలను సంగెం మండలంలోని బిక్కోజీ నాయక్ తండాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హాజరై సంత్ చిత్రపటానికి పూల మాలవేశారు. అనంతరం ఇనగాల మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్యదైవం సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. ఆయన సేవలు మరవులేనివన్నారు. గిరిజన సామాజిక వర్గం అభివృద్ధిలో ఆయన పాత్ర కీలకం అన్నారు. నిజాం సామ్రాజ్యాన్ని తన ఆధ్యాత్మిక శక్తితో గడగడ లాడించి పేరీ ఉద్యమానికి శ్రీకారం చుట్టిన క్రాంతి వీరుడు సేవాలాల్ మహరాజ్ అన్నారు.



# వాహనాల మరమ్మతులు ఏమాయే..?

- నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
- గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

**వరంగల్ వాయిస్, వరంగల్ :** యుద్ధప్రాతిపదికన వాహనాలకు మరమ్మత్తులు చేపట్టాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. హనుమకొండ బాలసముద్రంలోని వాహన మరమ్మతు షెడ్ ను శనివారం కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మరమ్మతులకు గురైన వాహనాల వివరాలతో పాటు వివిధ కారణాలతో షో రూమ్ లకు తరలించిన భారీ వాహనాల వివరాలను తనకు అందజేయాలన్నారు. , ఎప్పుడు మరమ్మత్తులకు పంపించారో తేదీతో సహా తెలియజేయాలంటూ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మరమ్మతుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అదే విధంగా వెహికల్ షెడ్డులో నిరుపయోగంగా పడి ఉన్న వాహనాల జాబితాను అందజేయాలని వాటిని వినియోగించకుండా ఉండడానికి గల కారణాలు తెలియజేయాలన్నారు. చెత్త తరలింపునకు ఉపయోగించే వాహనాలలో ప్రస్తుతం వినియోగంలో ఉన్న వాహనాలు ఎన్ని, మరమ్మత్తులకు గురైన వాహనాల ఎన్ని అనే సమాచారాన్ని అందజేయడంతో పాటు వెహికల్ షెడ్డు ఆవరణలో ఉన్న మొత్తం వాహనాల వెహికల్ నెంబర్ లతో సమగ్ర సమాచారంతో నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఈఈ మహేందర్, ఏఈ ఫణి, శానిటరీ సూపర్ వైజర్ నరేందర్, శానిటరీ ఇన్ స్పెక్టర్ అనిల్, స్మార్ట్ సిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫుడ్ కార్నీవాల్..

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** బడి అంటే చదవడం.. రాయడంతోపాటు మానసికోల్లాసానికి ఆటలు ఆడుకోవడం మాత్రమే కాదు అని నిరూపించారు వరంగల్ అండర్ రైల్వే గేట్ ఎస్ఆర్ఆర్ తోట ప్రాంతానికి చెందిన వాణి విద్యానికేతన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు. రుచికరమైన, ఆరోగ్యకరమైన వంటలు ఎలా తయారు చేయవచ్చో ప్రత్యక్షంగా చేసి చూపించారు. పాఠశాలలో ప్రతి ఏడు నిర్వహిస్తున్న మాదిరిగానే శనివారం ఫుడ్ కార్నీవాల్ ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పులిహోర, టమాట రైస్, క్యారెట్ హల్వా, పాయసం, రవ్వ లడ్డూలు, జొన్నరొట్టెలు, పూరీలు, మిర్చి బజ్జీలు ఇలా రకరకాల పిండి వంటలు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారులు ఉత్సాహంగా పోటీపడి మరీ తమ చేతులతో వంటలను ఎంతో రుచికరంగా తయారు చేసి అందరినీ అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో సుమారు 60మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. వారు తయారు చేసిన పసందైన వంటకాలను పాఠశాల ప్రిన్సిపాల్ సామల స్వరూప, కరస్పాండెంట్ సామల సుధాకర్, డైరెక్టర్లు మురళీకృష్ణ, సాయికృష్ణ, లావణ్య, హరిప్రియ, ఇతర సిబ్బంది పరిశీలించారు. విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరై వంటకాలను రుచి చూశారు.







# రహదారి మరమ్మతులు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ వాయిస్, వరంగల్/ నెక్కొండ :** రహదారుల మరమ్మతులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం నర్సంపేట నియోజకవర్గంలోని నెక్కొండలో హైబ్రిడ్ వార్షిక నిర్వహణ కింద రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో మరమ్మతులు, బలోపేతం అప్ గ్రేడేషన్, రీసర్ఫేసింగ్ చేస్తున్న రహదారులను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభానికి ముందే రోడ్లపై గుంతలు నింపడం, మరమ్మతులు, నవీకరణ, అత్యవసర పునరుద్ధరణ పనులను వెంటనే చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ డీఈ రమాదేవి, ఏఈ గోపి పాల్గొన్నారు.

# పది పరీక్షల్లో కీలకమార్పు

- విద్యార్థులకు అవగాహన కల్పించాలంటూ విద్యాశాఖ సూచన
- మార్చి 6 నుంచి ప్రీఫైనల్
- 21 నుంచి పబ్లిక్ పరీక్షలు

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** రాష్ట్రంలో 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి వార్షిక పరీక్షల్లో కీలక మార్పు తీసుకురానున్నారు. పబ్లిక్ పరీక్షల్లో ఓఎంఆర్ పత్రంలో వివరాలను నింపడం నుంచి వివిధ అంశాలను కొత్తగా చేర్చనున్నారు. దీనిపై అవగాహన కల్పించేందుకు




ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షల్లోనే నమూనా ఓఎంఆర్ పత్రాలను అందించాలని పాఠశాల విద్యాశాఖ భావిస్తోంది. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రీ ఫైనల్ పరీక్షలు మార్చి 6 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఈ పరీక్షల్లో టెన్త్ విద్యార్థులందరికీ ఓఎంఆర్ పత్రాలను అందించనున్నారు. విద్యార్థులకు అందించే ఈ ఓఎమ్ఆర్ పత్రాల్లో ప్రతి విద్యార్థి తనకు ఇచ్చిన ఆన్సర్ బుక్‌లెట్ సంఖ్యను రాయాల్సి ఉంటుంది. అలాగే దానిపై సంతకం కూడా చేయాలి. విద్యార్థికి సంబంధించిన ఇతర వివరాలు కూడా అందులో ముందుగానే ముద్రించి ఉంటాయి. వాటిని విద్యార్థులు సరిచూసుకోవాలి. వివరాల్లో తప్పులున్నా.. ఆ ఓఎంఆర్ తనది కాకపోయినా.. విద్యార్థులు వెంటనే ఇన్విజిలేటర్‌కు తెలుపాల్సి ఉంటుంది. అలాగే వారిచ్చే ఇతర నామినల్ రోల్ పత్రంలో సరైన వివరాలను రాయాల్సి ఉంటుంది. ఈ పరీక్షలు ముగిసిన తర్వాత మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షల్లో ప్రతిరోజూ ఓఎంఆర్ పత్రాలను విద్యార్థులకు అందిస్తారు. నేరుగా పబ్లిక్ పరీక్షల్లో ఓఎంఆర్ పత్రాలను ఇవ్వడం వల్ల విద్యార్థులు అయోమయానికి గురయ్యే అవకాశం ఉంది. అందువల్ల కొందరు విద్యార్థులు తప్పులు చేసే అవకాశం ఉంటుంది. మరికొందరికి సమయం వృథా అయ్యే ఛాన్స్ ఉంటుంది. దీన్ని నివారించేందుకు ప్రీ ఫైనల్ పరీక్షల్లో నమూనా ఓఎంఆర్ పత్రాలను ఇవ్వాలని పాఠశాల విద్యాశాఖ భావిస్తున్నట్లు సమాచారం. దీనివల్ల విద్యార్థులకు కొంత సాధన అవుతుందని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు ఈవీ నరసింహారెడ్డి పేర్కొన్నారు. అలాగే గత ఏడాది వరకు 4 పేజీల మెయిన్ బుక్‌లెట్ తొలుత జారీ చేసి.. అది సరిపోకపోతే అదనపు షీట్లను ఇచ్చేవారు. దీంతో అదనపు షీట్ల సంఖ్యను కూడా ఓఎంఆర్ పత్రంపై రాసేవారు. అయితే ఈసారి మాత్రం ఇంటర్మీడియట్ తరహాలో 24 పేజీల బుక్‌లెట్‌ను పదో తరగతి విద్యార్థులకు ఇవ్వనున్నారు. దీనివల్ల బుక్‌లెట్ పై అదనపు పత్రాల సంఖ్య రాయవల్సిన అవసరం ఉండదు. ఇలాంటి మార్పులన్నింటి దృష్ట్యా ప్రీ ఫైనల్ పరీక్షల్లో నమూనా ఓఎంఆర్ పత్రాలను అందించాలని విద్యాశాఖ భావిస్తోంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com